## విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘం నిర్ణయము కొరకు ది.09-01-2020న గురువారం సాయంత్రం గం.04-30 ని.లకు ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశములు

1/74- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-2 పరిధిలోని 43, 44, 47 డివిజన్ ఏరియాలలో విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ MLA గారి పాదయాత్రలో ప్రజలు అడిగిన రోడ్లను అభివృద్ధి చేయవలసిందిగా కోరియున్నారు.

అందుపై పైన తెలిపిన డివిజన్లలోని రోడ్లను అభివృద్ధి పరచుటకు అంచనాలు తయారు చేయుట జరిగినది. ఈ పనులకు అగు వ్యయము విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి చేపట్టుటకు ప్రతి పాదనను ఆమోదము కొరకు ఉంచడమైనది.

| S. No. | Name of Work | Est. Amount in Lakhs |
|---|---|---|
| **1** | Renovation and Repairs to the Circle – II Office building | 26.00 |
| 2 | Renewal of BT roads with Hot Mix process to Sangith kalsala road, approaches to Bridge at Lotus Junction and bridge at Govenerpet – II depo near Bander Laks | 49.50 |
| 3 | Renewal of BT roads with Hot Mix process to Corpenters colony in Lenin Center. | 48.00 |
| 4 | Providing end to end road to Kundetivari Street in 43rd division. | 23.00 |
| 5 | Construction of CC drains and providing CC roads to cross roads in Bhanu Nagar of 44th division. | 49.64 |
| 6 | Providing end to end CC pavements to Sivalayam Road in 47th division. | 32.50 |

పైన తెలిపిన వివిధ పనుల అంచనాలకు పరిపాలన ఆమోదము కొరకు వ్రాసిన ప్రియాంబులను స్థాయీ సంఘం వారి ముందు ఉంచటమైనది.

(Rc.E11-100008/2020)

2/75- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-2 పరిధిలోని అమరావతి కాలనీ, ఉర్మిళానగర్ పట్టా లాండ్స్ మరియు వాంబే కాలనీ మాస్టర్ ప్లాన్ రోడ్ నుండి అజిత్ సింగ్ నగర్ UGD సంప్ ఏరియాలలో విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ MLA గారి పాదయాత్రలో ప్రజలు అడిగిన రోడ్లను అభివృద్ధి చేయవలసిందిగా కోరియున్నారు.

అందుపై పైన తెలిపిన రోడ్లను అభివృద్ధి పరచుటకు అంచనాలు తయారు చేయుట జరిగినది. ఈ పనులకు అగు వ్యయము విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి చేపట్టుటకు ప్రతిపాదనను ఆమోదము కొరకు ఉంచడమైనది.

| S. No. | Name of Work | Est. Amount in Lakhs |
|---|---|---|
| 1 | Providing CC road to Urmila nagar Patta land cross roads in 1st division. | 32.60 |
| 2 | Providing UGD lines and BT roads with Hot mix process to Amaravathi colony cross roads in New RR Pet 52nd Division. | 42.90 |
| 3 | Providing Under Ground Drainage trunk main from Vambay Colony Master Plan road to Azith Singh Nagar UGD Sump via Sri ram energy road in 56th Division | 43.63 |

పైన తెలిపిన వివిధ పనుల అంచనాలకు పరిపాలన ఆమోదము కొరకు వ్రాసిన ప్రియాంబులను స్థాయీ సంఘం వారి ముందు ఉంచటమైనది.

(Rc.E11-100009/2020)

3/76- విజయవాడ నగరపాలక సంస్థ పరిధి లోని 8వ వార్డ్ నందు గల లింగమనేని ఎస్టేట్ & ప్రాజెక్ట్ ప్రైవేటు లిమిటెడ్ అడ్మినిస్ట్రేటర్ వారి అసెస్మెంట్ నెంబర్ 1073135869 గా గల షాపింగ్ కాంప్లెక్స్ నందు పార్కింగ్ స్థలము నకు పన్ను విధించి నందున పార్కింగ్ ఫీజు వసూలు చేసెడివారమనియు నవంబర్ 1 2019 నుండి పార్కింగ్ ఫీజు వసూలు చేయుట లేదనియు సదరు అస్తి పన్ను నుండి పార్కింగ్ స్థలమునకు విధించిన పన్ను మినహాయింపు చేయవలసినదిగా కోరుతు అర్జీ దాఖలు చేసినారు.

సదరు అర్జీపై క్షేత్ర స్థాయిలో విచారణ జరుపగా 8 వ వార్డ్ నందు అసెస్మెంట్ నెంబర్ 1073135869 గల షాపింగ్ కాంప్లెక్స్ నందు పార్కింగ్ స్థలమునకు ఫ్రీ పార్కింగ్ గా తమ వద్ద ఏ విధమైన రుసుములు వసూలు చేయుట లేదని వాహనదారులు తెలియజేసినారు. లింగమనేని ఎస్టేట్ & ప్రాజెక్ట్ ప్రైవేటు లిమిటెడ్ షాపింగ్ కాంప్లెక్స్ నకు అర్ధ సంవత్సరము నకు రూ.15,07,275/-లు పన్ను కలదు. అందులో పార్కింగ్ స్థలము నకు రూ.2,81,099/-లు పన్ను విధించినారు. ఆస్థి పన్ను నుండి పార్కింగ్ స్థలమునకు విధించిన పన్నును తాము పార్కింగ్ ఫీజు వసూలు చేయనందున తమ షాపింగ్ కాంప్లెక్స్ నకు పార్కింగ్ పన్ను మినహాయింపు ఇవ్వవలసినదిగా కోరినారు.

కావున, విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని 8 వ వార్డ్ నందు లింగమనేని ఎస్టేట్ & ప్రాజెక్ట్ ప్రైవేటు లిమిటెడ్ అసెస్మెంట్ నెంబర్ 1073135869 గల షాపింగ్ కాంప్లెక్స్ నందు గల పార్కింగ్ స్థలమునకు విధించిన పన్ను రూ.2,81,099/-లను మినహాయిపు చేయుటకు గాను స్థాయీ సంఘము వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc-A12-138103/2019)

4/77- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-3 పరిధిలో ఉన్న 11వ డివిజన్ నందు న్యూ ఆర్ టి సి కాలనీ మెయిన్ రోడ్డునకు, 10వ డివిజన్ లోని అయ్యప్ప నగర్ నందు సిమెంట్ రోడ్లు వేయుట మరియు 9వ డివిజన్ నందు కమ్యూనిటీ హాలు నందు మిగిలిపోయిన పనిని పూర్తి చేయుటకు అగు వ్యయమును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారిచే మంజూరు చేయబడిన బడ్జెట్ నందు విజయవాడ నగరపాలక సంస్థలో మౌలిక సదుపాయములు అభివృద్ధి పరచుట కొరకు కేటాయించిన రూ.50.00 కోట్ల నిధుల నుండి అనగా Head of Account : 2217-05-191-11-07-310-319 నుండి చేపట్టుటకు గాను ప్రతిపాదనలను, కౌన్సిల్/స్థాయీ సంఘము వారు ఆమోదించి, ప్రభుత్వము వారి మంజూరు కొరకు పంపడమైనవి.

అందుపై, CR.No.5 మరియు SCR No.8, తేది. 08-08-2019 నందు, ప్రతిపాదించి పంపిన మూడు పనులకు సంబంధించి, ప్రభుత్వము వారి Memo No.961868/ Bud.1/2019, of MA & UD (Bud) Dept, Dt:18-10-2019 ద్వారా, నగర పాలక సంస్థ పంపిన ప్రతిపాదనలు, బడ్జెట్ నందు పేర్కొన్న విధముగా మూలధన ఆస్తి సృష్టికి (Creation of Capital Assets) కాకుండా, నిర్వహణ పనుల (Maintainance Work) క్రింద వచ్చుచున్నవనియు, కాబట్టి వాటిని సాధారణ నిధుల నుండి చేపట్టవలిసినదిగా తెలిపియున్నారు. ప్రస్తుతం స్థాయీ సంఘము వారు ఆమోదించిన ప్రతిపాదనలు వివిధ దశలలో ఈ క్రింది విధముగా ఉన్నాయి.

| S. No. | SCR No. | Name of the work | Est. Amt in Lakhs | Present Status of Work |
|---|---|---|---|---|
| 1 | **SCR No.**47 Dt: 11.09.2019 | Providing CC road to Damaged New RTC Colony main road in 11th Division (EE-III/131783/2019) | 32.12 | Tender Stage |
| 2 | **SCR No.**47 Dt: 11.09.2019 | Providing CC road to Nehru road from Ayyappa Nagar Main road to Venkata Ganesh Nagar in 10th Division (EE-III/131784/2019) | 37.84 | Tender Stage |
| 3 | **SCR No.**47 Dt: 11.09.2019 | Construction of Community Hall (Balance work) to Yalamanchili Kutumbaiah and Ramanujamma Park at Vivekananda colony in 9th Division (EE-III/131785/2019) | 33.40 | Tender Stage |

కావున, ప్రభుత్వము వారి మెమోను అనుసరించి, పైన తెలిపిన 3 పనులను ప్రభుత్వము వారి రూ.50.00 కోట్ల నిధుల నుండి చేపట్టుటకు గాను ఆమోదించిన పై తీర్మానాలను రద్దు చేయుచూ, సదరు పనులను విజయవాడ నగరపాలక సంస్థ యొక్క సాధారణ నిధుల నుండి చేపట్టుటకు మరియు వివిధ దశలలో ఉన్న పనులను కొనసాగించుటకు మరియు ముందస్తుగా తీసుకున్న చర్యలను ఆమోదించవలసినదిగా కోరుచూ వ్రాసిన ప్రియాంబులును స్థాయీ సంఘము వారి ముందు ఉంచటమైనది.

**(Rc.EE-III/131783/2019)**

5/78- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్ -3 పరిధిలో ఉన్న ప్రధాన రహదారులు యు.జి.డి. పైప్ లైన్లు వేయుట వలన మరియు వర్షపు నీటి నిల్వ వలన అక్కడక్కడ గుంటలు ఏర్పడి దెబ్బతిని ఉన్నందువలన పాదచారులకు మరియు వాహనదారులకు అసౌకర్యం కలుగుచున్నది. ఇందుకుగాను ప్రధాన రహదారులను పునర్నిర్మించవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. 2వ డివిజన్ నందు గల కరెన్సీ నగర్ నందు పాతూరి రామారావు రోడ్డునకు పంటకాలువ రోడ్డు నుండి చివరి వరకు హాట్ మిక్స్ పద్ధతిపై తారు రోడ్డు నిర్మించుట కొరకు స్థానిక ప్రజలు దీనిపై విజయవాడ నగరపాలక సంస్థ కమీషనర్ గారిని కలిసి రహదారిని పునర్నిర్మించవలసినదిగా కోరియున్నారు. దీనిపై కమీషనర్ గారు సదరు రోడ్డుని పరిశీలించి రహదారిని పునర్నిర్మించవలసినదిగా ఆదేశాలు ఇచ్చియున్నారు.

కావున, పై తెలిపిన 2వ డివిజన్ నందు గల కరెన్సీ నగర్ నందు పాతూరి రామారావు రోడ్డును పునర్నిర్మించుటకు అంచనాలను తయారుచేయుట జరిగినది. ఈ పనులకు అగు వ్యయము విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధులతో చేపట్టుటకు ప్రతిపాదనలను స్థాయీ సంఘము వారి ఆమోదము కొరకు ఉంచటమైనది.

| S. No | Division | Name of Work | Est Amount Rs. In Lakhs. |
|---|---|---|---|
| 1 | 2 | Providing BT Road with hot mix process to Pathuri Rama rao street in from Pantakaluva road to end in Currency Nagar in 2nd Division. | 23.58 |

పైన తెలిపిన అంచనాలను ఆమోదము కోరుచూ వ్రాసిన ప్రియాంబులును స్థాయీ సంఘము వారి ముందు ఉంచటమైనది.
(Rc.EE-III/136789/2019)

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
జిల్లా కలెక్టరు, కృష్ణా వారికి.

నకలు: అందరు అధికారులకు,
,, కమీషనరు గారి టేబుల్ నకు,
,, నోటీసు బోర్డునకు.

## పుర పరిపాలనా శాఖ

నుండి:
శ్రీ జి.చంద్రయ్య, బి.ఏ.,
సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

టు:
మహారాజశ్రీ ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు జిల్లా కలెక్టర్,
కృష్ణా, వారికి.

**తేది.**09-01-2020

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు – స్థాయీ సంఘ సాధారణ సమావేశములు – తీర్మానములు – పంపుట – గురించి.

***

ది.09-01-2020 గురువారం సాయంత్రం గం.04-30 ని.లకు జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు పంపడమైనది.

భవదీయ,

సెక్రటరీ.

నకలు: అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు,
,, కమీషనరు గారి టేబుల్ నకు.

**ది.09-01-2020 గురువారం సాయంత్రం గం.04-30 ని.లకు**
**జరిగిన స్థాయీ సంఘం వారి సమావేశపు తీర్మానములు**

| | |
|---|---|
| 1/74 | ఆమోదించడమైనది. |
| 2/75 | ఆమోదించడమైనది. |
| 3/76 | ఆమోదించడమైనది. |
| 4/77 | ఆమోదించడమైనది. |
| 5/78 | ఆమోదించడమైనది. |

సం./-ఎ.ఎండి.ఇంతియాజ్,
ప్రత్యేక అధికారి,
విజయవాడ నగరపాలక సంస్థ,
మరియు జిల్లా కలెక్టర్, కృష్ణా.

//నకలు//

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.